ప .ఒక దీపం వెలిగింది ఒక రూపం వెలసింది ఒక దీపం మలిగింది

ఒక రూపం తొలగింది ఒక దీపం మలిగింది ఒక రూపం తొలగింది

వేకువ ఇక లేదని తెలిసి, చీకటితో చేతులు కలిపి వేకువ ఇక లేదని తెలిసి

చీకటితో చేతులు కలిపి ఒక దీపం మలిగింది ఒక రూపం తొలగింది

1.చ.మంచు తెరలే కరిగిపోగా మనసు పొరలే విరిసి రాగా || మం ||

చెలిమి పిలుపే చేరుకోగా చెలియ వలపే నాది కాగా

అనురాగపు మాలికలల్లీ అణువణువున మధువులు చల్లి || అ ||

ఒక ఉదయం పిలిచిందీ ఒక హృదయం ఎగిసింది

2.చ.నింగి అంచులు అందలేకా నేలపైనా నిలువరాకా

నింగి అంచులు అందలేకా నేలపైన నిలువరాకా

కన్నె కలలే వెతలు కాగా ఉన్న రెక్కలు చితికిపోగా

కనిపించని కన్నీట తడిసీ బడబాలనమెదలో ముడిచి,

కనిపించని కన్నీట తడిసి బడబానలమెదలో ముడిచి

ఒక ఉదయం ఆగిందీ ఒక హృదయం ఆరిందీ

ఒక ఉదయం ఆగిందీ ఒక హృదయం ఆరిందీ

ఒక దీపం వెలిగిందీ .....



Contributed By: Yashodhara Rupakula

www.telugulyrics.org